SK1 one NEWS HD
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
# సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 122 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | బుధవారం 22-07-2026

## రాహుల్ గాంధీ, ప్రియాంకలను అదుపులోకి తీసుకున్న పోలీసులు



- ప్రధాని మోదీ నివాసం వద్ద హైడ్రామా
- నీట్ వివాదం, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలపై మోదీ నివాసం వద్ద కాంగ్రెస్ నిరసన
- రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ,కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- విద్యాశాఖ మంత్రి రాజీనామాకు పట్టుబట్టడంతో విఫలమైన చర్చలు
- అమిత్ షా ప్రకటన చేయాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్
- ఢిల్లీలో కొనసాగుతున్న రాజకీయ ఉద్రిక్తత

**ఢిల్లీ :** నీట్ పరీక్షల వివాదం, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలు దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర రాజకీయ ఉద్రిక్తతకు దారితీశాయి. ప్రధాని నరేంద్ర మోదీ నివాసాన్ని ముట్టడించేందుకు యత్నించిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలను ఢిల్లీ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారితో పాటు పలువురు సీనియర్ నేతలు, ఎంపీలను కూడా నిర్బంధంలోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనతో లోక్ కళ్యాణ్ మార్గ్ వద్ద తీవ్ర హైడ్రామా చోటుచేసుకుంది.నీట్ పరీక్షల్లో అవకతవకలపై పార్లమెంటులో చర్చకు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో - మిగతా 2 లో

## అధికార ప్రతినిధిపై కాక్రోచ్ జనతా పార్టీ వేటు


- నిరసనల మధ్య బర్గర్ వివాదం
- కాక్రోచ్ జనతా పార్టీ అధికార పదవి నుంచి విజేత దహియా తొలగింపు
- నిరసనల మధ్య అసందర్భంగా ప్రవర్తించారన్న ఆరోపణలపై చర్యలు
- సహచరులు దీక్షలో ఉండగా బర్గర్ తింటున్న వీడియో వైరల్ కావడంతో వివాదం




**ఢిల్లీ :** యువజన ఉద్యమ పార్టీగా గుర్తింపు పొందిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ), తమ అధికార ప్రతినిధి విజేత దహియాపై క్రమశిక్షణా చర్యలు చేపట్టింది. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న నిరసనల - మిగతా 2 లో

## షూటింగ్‌లో బాలకృష్ణకు స్వల్ప గాయం

- కాకినాడ పోర్ట్ పరిసరాల్లో 'NBK 111' షూటింగ్
- యాక్షన్ సీన్ చిత్రీకరిస్తుండగా కాలుజారి కిందపడ్డ బాలయ్య
- గాయం స్వల్పమైనదేనని ప్రకటించిన వైద్యులు




**హైదరాబాద్ :** నటసింహం, స్టార్ హీరో నందమూరి బాలకృష్ణ కాకినాడ పోర్ట్ ప్రాంగణంలో జరుగుతున్న తన తాజా చిత్రం 'ఎన్‌బీకే111' షూటింగ్‌లో ప్రమాదానికి గురయ్యారు. డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ కోసం కాకినాడ పోర్ట్ పరిసర ప్రాంతాల్లో కొన్ని కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. మంచు మనోజ్‌తో కలిసి ఒక హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్న సమయంలో బాలకృష్ణ అనుకోకుండా కాలుజారి కిందపడటంతో ఆయన మోకాలికి స్వల్ప గాయమైంది.ఈ ప్రమాదం జరిగిన వెంటనే చిత్ర యూనిట్ సభ్యులు షూటింగ్‌ను అక్కడికక్కడే నిలిపివేసి, ఆయనను తక్షణ చికిత్స కోసం సమీపంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలోని వైద్యుల బృందం - మిగతా 2 లో

## విద్యార్థుల ఆందోళనల వేళ నీట్ లీక్‌పై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

- నీట్ పేపర్ లీక్ దోషులకు అత్యంత కఠిన శిక్ష విధించాలన్న ప్రధాని మోదీ
- పరీక్షల నిర్వహణకు పటిష్టమైన వ్యవస్థను నిర్మించాలని సూచన
- పార్లమెంటు ముట్టడికి యత్నించిన విద్యార్థులపై లాఠీఛార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం
- నిరసనకారులతో కేంద్ర మంత్రి జేపీ నడ్డా చర్చలు.. కొనసాగుతున్న ఉత్కంఠ


2 లో



## మంగళగిరిలో నారా లోకేశ్ 7.30 గంటల నాన్ స్టాప్ 'పట్టా'భిషేకం

- మంగళగిరిలో 1331 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ
- 'మన ఇల్లు - మన లోకేశ్' కార్యక్రమానికి శ్రీకారం
- సుమారు 7.30 గంటల పాటు నిలబడే పట్టాలు అందించిన మంత్రి లోకేశ్
- లబ్ధిదారులకు పట్టాతో పాటు నూతన వస్త్రాలు బహూకరణ

**అమరావతి :** మంగళగిరి నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు ఉద్దేశించిన 'మన ఇల్లు - - మిగతా 2 లో

# ఆంధ్రప్రదేశ్‌లో యూఏఈ ఫుడ్ క్లస్టర్

- గ్లోబల్ మార్కెట్ వైపు అడుగులు
- ముఖ్యమంత్రి చంద్రబాబుతో యూఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ భేటీ
- ఏపీలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చిన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్
- దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో కుదుర్చుకున్న మరో ఒప్పందం సాకారం
- ఏపీ ప్రభుత్వం, యూఏఈ మధ్య కుదిరిన కీలక భాగస్వామ్యం
- ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు
- మామిడి, అరటి వంటి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పనే లక్ష్యం



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఏడాది దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో కుదిరిన మరో కీలక ఒప్పందం కార్యరూపం దాల్చే దిశగా ముందడుగు పడింది. రాష్ట్రంలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం భేటీ అయింది.ఈ ఏడాది దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిపిన చర్చల సందర్భంగా ఏపీలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు యూఏఈ సంసిద్ధత వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఆ ఒప్పందాన్ని ఆచరణలోకి తీసుకురావడంలో భాగంగా యూఏఈ ప్రతినిధులు అమరావతికి వచ్చారు. ఆహార శుద్ధి రంగంలో ఆంధ్రప్రదేశ్‌లో - మిగతా 2 లో

## 2021 నాటికే పూర్తి కావాల్సిన పోలవరాన్ని వైసీపీ నాశనం చేసింది




- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు
- వైసీపీ పాలనలో పోలవరం ప్రాజెక్టు తీవ్రంగా నష్టపోయిందన్న నిమ్మల
- నిర్వాసితులను కూడా గత ప్రభుత్వం మోసం చేసిందని విమర్శ
- ఇప్పుడిప్పుడే రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు బాగుపడుతున్నాయని వ్యాఖ్య

**అమరావతి :** 2019లో తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 నాటికే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేదని... కానీ గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల విధ్వంస పాలన వల్ల ప్రాజెక్టు తీవ్రంగా నష్టపోయిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇప్పుడిప్పుడే - మిగతా 2 లో



## ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు నమ్మిన రైతులు తీవ్రంగా నష్టపోయారు

- మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు
- దేవాదుల నుంచి నీళ్లు రాక రైతులు నష్టపోయారన్న హరీశ్
- దేవాదుల కింద ఎన్ని రిజర్వాయర్లు ఉన్నాయో కూడా ఉత్తమ్ కు తెలియదని ఎద్దేవా
- నీళ్ల నిర్వహణపై ప్రభుత్వానికి అవగాహన లేదని విమర్శ

**హైదరాబాద్ :** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలను నమ్మి దేవాదుల ప్రాజెక్టు కింద - మిగతా 2 లో

## నీట్ లీకేజీ వ్యవహారం అత్యంత బాధాకరం



- బీజేపీ ఎంపీ రఘునందన్ రావు
- నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ అంశంపై సీబీఐ దర్యాప్తు వేగంగా జరుగుతోందన్న రఘునందన్ రావు
- ఈ అంశంపై పార్లమెంట్‌లో సమాధానం ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని వెల్లడి
- విపక్షాలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాయని మండిపాటు

**హైదరాబాద్ :** నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం అత్యంత బాధాకరమని, అయితే ఈ అంశంపై ఇప్పటికే సీబీఐ దర్యాప్తు వేగవంతంగా కొనసాగుతోందని - మిగతా 2 లో

# ఆగస్టు 30లోగా తనిఖీలు పూర్తి కావాలి

- బీసీ గురుకులాలపై మంత్రి పొన్నం ఆదేశాలు
- విద్యార్థులకు విద్యతో పాటు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యమన్న పొన్నం
- ప్రతి ఆర్‌సీవో కచ్చితంగా వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశం
- తాను కూడా ప్రతి నెల కనీసం 15 గురుకులాల్లో తనిఖీలు నిర్వహిస్తానని వెల్లడి



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని బీసీ గురుకుల విద్యాసంస్థల నిర్వహణ, విద్యార్థుల వసతులపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కఠిన నిబంధనలు విధించారు. బీసీ గురుకుల రీజనల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్లతో (ఆర్‌సీవో) కీలకమైన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన... రాబోయే ఆగస్టు 30వ తేదీ నాటికి రాష్ట్రంలోని అన్ని బీసీ గురుకుల విద్యాసంస్థల్లో క్షేత్రస్థాయి తనిఖీలను - మిగతా 2 లో

# సంపాదకీయం

## మళ్ళీ కాలుదువ్వుతున్న 'నాటో'



ఇటీవల అనేక సందర్భాల్లో నాటో మిలిటరీ కూటమి మధ్య ఐక్యత సన్నగిల్లిందన్న భావన అందరికీ కలిగింది. ఉదాహరణకు--గ్రీన్‌ల్యాండ్‌ను ఆక్రమిస్తామని అమెరికా అంటే.. నాటో కూటమిలో ఒక్క సభ్యదేశం కూడా అమెరికాను బలపర్చలేదు. పైగా సభ్యదేశాలైన జర్మనీ, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఇటలీ, నెదర్లాండ్ దేశాల సైనికులు గ్రీన్‌ల్యాండ్‌లో దిగి డెన్మార్క్‌కు అండగా నిలిచారు. 'ఇరాన్‌పై దాడికి కలిసి రండి' అని ట్రంప్ పిలుపునిస్తే స్పెయిన్, ఇటలీ, జర్మనీ, ఫ్రాన్స్, యూకే తదితర నాటో సభ్య దేశాలు తమకేమీ సంబంధంలేదని అమెరికాను ఏకాకిని చేశాయి. నాటో దేశాల ఒప్పందంలోని 5వ ఆర్టికల్ 'అందరి కోసం ఒక్కరూ, ఒక్కరి కోసం అందరూ' అన్న హామీ ప్రకారం, ఈ దేశాలపై ఏ దేశం దాడి చేసినా మిగతా దేశాలన్నీ కలిసికట్టుగా ఆ దేశంతో యుద్ధానికి దిగాలి. కానీ ఇరాన్‌పై అమెరికా--ఇజ్రాయెల్ తలపెట్టిన దాడికి మద్దతుగా ఈ ఆర్టికల్ అమలు కాలేదు. లోగడ ఇరాక్, అఫ్ఘానిస్థాన్‌లపై దాడికి నాటో దేశాలు తమతో కలిసివచ్చినట్టుగానే ఇప్పుడు ఇరాన్‌పై యుద్ధానికి కూడా కలిసి వస్తాయని ట్రంప్ ఊహించుకొని చివరకు భంగపడ్డాడు. ఎవర్ని అడిగి యుద్ధం ప్రారంభించావని ట్రంప్‌ను నాటో దేశాలు నిలదీశాయి. దీంతో నాటో నిలువునా చీలిపోయిందనే అంతా అనుకున్నారు. కానీ ఇటీవల టర్కీలో జరిగిన నాటో శిఖరాగ్ర సమావేశం ఆ కూటమి మళ్లీ పటిష్ఠం అవుతుందన్న భావనను కలిగించింది. "మరింత బలమైన నాటోతో మరింత బలమైన ఐరోపా" అనే నినాదం నాటో 3.0 భావనను సాకారం చేయనుంది. దీని ప్రకారం, ఐరోపా తన రక్షణ బలాన్ని రష్యాకు వ్యతిరేకంగా పెంచబోతోంది. చైనాను ఎదుర్కోవడానికి అమెరికా తన బలగాలను ఆసియా పసిఫిక్‌లో కేంద్రీకరించబోతున్నది.ఇటీవల టర్కీలో జరిగిన 32 సభ్య దేశాల నాటో కూటమి 36వ శిఖరాగ్ర సమావేశంలో ప్రతి సభ్యదేశం తన సైన్యం కోసం స్థూల దేశీయోత్పత్తిలో 5 శాతాన్ని ఖర్చు చేయాలన్న ప్రతిపాదన వచ్చింది. అలాగే రష్యాకు వ్యతిరేకంగా 80 బిలియన్ల విలువ చేసే ఆయుధాల్ని ఉక్రెయిన్‌కు పంపాలని నాటో కూటమి నిర్ణయించింది. ఈ శిఖరాగ్ర సమావేశం కోసం ఎర్డోగాన్ ప్రభుత్వం టర్కీ రాజధాని అంకారాను దిగ్బంధించి, పదమూడు రోజుల పాటు అన్ని ప్రదర్శనలను నిషేధించింది. 225 మందిని అదుపులోకి తీసుకుని, 103 మందిని జైలులో పెట్టింది. సమావేశానికి ముందు మిత్ర దేశాల కంపెనీల మధ్య పదుల బిలియన్ల డాలర్ల విలువైన ఒప్పందాలు కుదిరాయి. ముఖ్యంగా అధిక లాభాల వేటకు పరుగెత్తే ఆయుధ కంపెనీలకు పండుగే.రెండువేల కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించగల సుదూర క్షిపణులను నిర్మించడానికి బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ ఈ సమావేశంలో 50 బిలియన్ డాలర్ల కార్యక్రమాన్ని ప్రకటించాయి. ఈ దూరం మాస్కోను లక్ష్యంగా చేసుకోవడానికే. సిటీ గ్రూప్, డాయిష్ బ్యాంక్, బీఎన్‌పీ పారిబాస్‌తో సహా కొన్ని బ్యాంకులు వీటి నిర్మాణం కోసం ఇప్పటికే 217 బిలియన్ డాలర్లను సమీకరించాయి. అదే సమయంలో అమెరికా బడ్జెట్ 850 బిలియన్ల యూరోలుగా ఉంది. యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ 2030 నాటికి పునరాయుధీకరణ కోసం 800 బిలియన్ల యూరోలను మానవ విధ్వంసానికి పాల్పడే ఆయుధాలకు కేటాయించటానికి తహతహలాడుతున్నారు.నాటో కూటమి ఒకప్పటి సోవియట్ యూనియన్‌కు, సోషలిస్టు దేశాలకు వ్యతిరేకంగా ఏర్పడి, ప్రచ్ఛన్న యుద్ధానికి, ఆయుధ పోటీకి కారణమైంది. 1989లో జీడీఆర్-- పశ్చిమ జర్మనీతో విలీనం సందర్భంగా గోర్బచెవ్--బుష్‌ల మధ్య పెద్దమనుషుల ఒప్పందం జరిగింది. దీని ప్రకారం, నాటో కూటమి తూర్పు ఐరోపాకు ఒక్క అంగుళం కూడా విస్తరించకూడదు. 1991 ప్రారంభంలో సోవియట్ యూనియన్, సోషలిస్టు దేశాలు పతనమైన తర్వాత రష్యా వార్సా సంధి కూటమిని రద్దు చేసుకుంది. కానీ, ప్రచ్ఛన్న యుద్ధం ముగిసినా నాటో రద్దు కాలేదు. పైగా ఒప్పందాన్ని ఉల్లంఘించి రష్యాకు వ్యతిరేకంగా ఒకప్పటి తూర్పు సోషలిస్టు దేశాలకు నాటోను విస్తరించింది. కొన్ని బాల్టిక్ రిపబ్లిక్‌లు కూడా నాటోతో చేరాయి. ఇవన్నీ ఒకప్పటి సోవియట్ యూనియన్‌లో అంతర్భాగంగా ఉండేవి. రష్యాలో బలహీనమైన ఆర్థిక వ్యవస్థతోపాటు, అప్పటి రష్యా అధ్యక్షుడు ఎల్సిన్ అసమర్థత కారణంగా నాటో చకాచకా పావులు కదిపి విస్తరించింది. ఇప్పుడది ఉక్రెయిన్‌ను అడ్డుపెట్టుకొని రష్యాను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తోంది.


## ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్

**మొదటిపేజీ తరువాయి -** ఒక పూర్తిస్థాయి వ్యాల్యూచైన్ ఏర్పాటు చేయాలని యూఏఈ నిర్ణయించింది. దీనికోసం ఏపీ ప్రభుత్వం, యూఏఈ మధ్య అధికారికంగా భాగస్వామ్యం కుదిరింది.ఈ భాగస్వామ్యం ద్వారా రాష్ట్రంలో అధికంగా పండే మామిడి, అరటి, కోకో వంటి ఉద్యాన ఉత్పత్తులను శుద్ధి చేసి, నాణ్యతా ప్రమాణాలతో ప్యాక్ చేసి, అంతర్జాతీయ మార్కెట్లకు తరలించేందుకు అవసరమైన వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఇది రాష్ట్రంలోని రైతులకు మేలు చేయడంతో పాటు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కీలక సమావేశంలో యూఏఈ ప్రతినిధులతో పాటు రాష్ట్ర మంత్రి టీజీ భరత్, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమల శాఖల ఉన్నతాధికారులు, ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఈడీబీ) అధికారులు పాల్గొన్నారు.

## 2021 నాటికే పూర్తి కావాల్సిన పోలవరాన్ని వైసీపీ నాశనం చేసింది

**మొదటిపేజీ తరువాయి -** రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు గాడిన పడుతున్నాయని పేర్కొన్నారు. సచివాలయంలో జలవనరుల శాఖపై ఈరోజు ఆయన శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కీలకమైన ప్రాజెక్టులు, వాటి తాజా స్థితిగతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు వెల్లడించారు.2014-19 మధ్యకాలంలో పోలవరం పనులు వేగంగా జరిగి 72 శాతం మేర పూర్తయ్యాయని, అయితే జగన్ 'ఒక్క ఛాన్స్' అంటూ వచ్చి రివర్స్ టెండరింగ్ పేరుతో తీవ్ర నష్టం చేశారని విమర్శించారు. కాంట్రాక్టు ఏజెన్సీలను రద్దు చేయవద్దని ఎంతమంది హెచ్చరించినా వినకుండా, 17 నెలల పాటు పనులను నిలిపివేశారని మండిపడ్డారు. దీని ఫలితంగానే 2020లో వచ్చిన వరదలకు డయాఫ్రమ్‌వాల్ పూర్తిగా దెబ్బతిన్నదని నిపుణులు స్పష్టం చేశారని తెలిపారు. ఆఖరికి పోలవరం నిర్వాసితులను కూడా గత ప్రభుత్వం మోసం చేసిందని దుయ్యబట్టారు.ధ్వంసమైన జలవనరుల రంగాన్ని పునర్నిర్మించి పూర్వ స్థితికి తీసుకువస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. 2028 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో 36 ప్రధాన ప్రాజెక్టులను ఏ స్థాయిలో పూర్తి చేస్తామనే దానిపై స్పష్టమైన కార్యాచరణను వివరించారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి జిల్లాకు తాగు, సాగు నీటిని సరఫరా చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.

## మంగళగిరిలో నారా లోకేశ్ 7.30 గంటల నాన్ స్టాప్ 'పట్టా'భిషేకం



**మొదటిపేజీ తరువాయి -** మన లోకేశ్' కార్యక్రమం మంగళగిరిలో ఓ పండుగలా జరిగింది. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా తొలిరోజు 1331 మంది లబ్ధిదారులకు శాశ్వత ఇళ్ల పట్టాలను అందజేశారు.మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 9:30 గంటలకు ప్రారంభమైన పట్టాల పంపిణీ సాయంత్రం 5 గంటల వరకు నిరంతరాయంగా కొనసాగింది. లబ్ధిదారుల 'పట్టా'భిషేకం అనదగ్గ ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ దాదాపు ఏడున్నర గంటల పాటు నిలబడే ఉండడం విశేషం. ప్రతి లబ్ధిదారుడికి ఆయనే స్వయంగా పట్టాలు అందించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు.పట్టా పత్రాలతో పాటు లబ్ధిదారులందరికీ నూతన వస్త్రాలను కూడా మంత్రి లోకేశ్ బహూకరించారు. సుదీర్ఘ సమయం పాటు ఒకేచోట నిలబడి ఓపికగా పట్టాలు పంపిణీ చేయడంపై కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు, ప్రజలు ప్రశంసలు తెలిపారు.

# రాహుల్ గాంధీ, ప్రియాంకలను అదుపులోకి తీసుకున్న పోలీసులు



**మొదటిపేజీ తరువాయి -** సమావేశమైన అనంతరం రాహుల్, ప్రియాంక, కేసీ వేణుగోపాల్, పవన్ ఖేరా వంటి సీనియర్ నేతల నేతృత్వంలో కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని నివాసం వైపు పాదయాత్రగా బయలుదేరారు. అయితే, వారిని పోలీసులు బారికేడ్లతో అడ్డుకున్నారు. దీంతో కాంగ్రెస్ నేతలు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు.పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కేంద్ర ప్రభుత్వం చర్చలకు ప్రయత్నించింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నిరసన స్థలానికి చేరుకుని రాహుల్ గాంధీతో మాట్లాడారు. పార్లమెంటులో నీట్ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. అయితే, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రకటన చేయాలని కాంగ్రెస్ నేతలు పట్టుబట్టడంతో చర్చలు విఫలమయ్యాయి.చర్చలు కొలిక్కి రాకపోవడంతో, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్) సహా భారీగా మోహరించిన పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. నిరసనకారులను బలవంతంగా అక్కడి నుంచి తరలించారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్, రణ్‌దీప్ సూర్జేవాలా, కె. సురేశ్, చరణ్‌జిత్ సింగ్ చన్నీ సహా పలువురు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా నిరసన స్థలానికి వచ్చి కాంగ్రెస్ నేతలకు మద్దతు తెలిపారు.నీట్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన పోలీసుల దాడిపై విచారణ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ నేతలను అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. మరోవైపు, ప్రధాని నివాసం వంటి అత్యంత కీలకమైన, సున్నితమైన ప్రాంతంలో నిరసనలు చేపట్టడం భద్రతా నిబంధనలను ఉల్లంఘించడమేనని అధికార పక్షం విమర్శిస్తోంది. ఈ ఘటనతో నీట్ వివాదం మరింత వేడెక్కింది.

## అధికార ప్రతినిధిపై కాక్రోచ్ జనతా పార్టీ వేటు




**మొదటిపేజీ తరువాయి -** నేపథ్యంలో ఆయన ప్రవర్తన తీవ్ర వివాదాస్పదం కావడంతో, పార్టీ ఆయనపై వేటు వేస్తూ మంగళవారం నిర్ణయం తీసుకుంది. దహియాను తక్షణమే అన్ని అధికారిక బాధ్యతల నుండి తొలగిస్తున్నట్లు పార్టీ స్పష్టం చేసింది.'నీట్' పరీక్షల్లో నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలపై జవాబుదారీతనం వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో సోనమ్ వాంగ్‌చుక్ వంటి ప్రముఖులు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టగా, అదే నిరసన స్థలికి సమీపంలో దహియా బర్గర్ తింటూ కనిపించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీనిపై వివరణ కోరగా, తాను ఎన్నికైన ప్రతినిధిని కానని, కేవలం స్వచ్ఛందంగానే ఉద్యమంలో పాల్గొంటున్నానని, తానెవరికీ బాధ్యత వహించాల్సిన అవసరం లేదని ఆయన సమాధానమివ్వడం మరింత వివాదానికి దారితీసింది.ఈ ఉదంతంపై సీజేపీ నాయకత్వం తీవ్రంగా స్పందించింది. దహియా ప్రవర్తన ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని, అది పార్టీ విలువలకు, ఉద్యమ సిద్ధాంతాలకు విరుద్ధమని 'ఎక్స్' వేదికగా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. క్లిష్ట సమయాల్లో సరైన నిర్ణయం తీసుకునే సామర్థ్యం ఆయనలో పూర్తిగా లోపించిందని పార్టీ ఘాటుగా వ్యాఖ్యానించింది.

## షూటింగ్‌లో బాలకృష్ణకు స్వల్ప గాయం



**మొదటిపేజీ తరువాయి -** బాలకృష్ణకు ప్రాథమిక చికిత్స అందించడంతో పాటు అవసరమైన ఇతర వైద్య పరీక్షలను పూర్తి చేసింది. ఈ గాయం చాలా స్వల్పమైనదేనని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు స్పష్టం చేశారు. అయితే, త్వరగా కోలుకోవడానికి కొన్ని రోజుల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని ఆయనకు వైద్యులు సూచించారు. 'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ విజయం తర్వాత బాలకృష్ణ – గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న రెండవ చిత్రం కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. కాకినాడ షెడ్యూల్‌లో రిస్కీ యాక్షన్ దృశ్యాలను తెరకెక్కిస్తున్న సమయంలో ఈ అనుకోని సంఘటన జరిగిందనే వార్త సోషల్ మీడియాలో వ్యాపించడంతో అభిమానులు, సినీ ప్రముఖులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి పూర్తిగా స్థిరంగా ఉందని, ఆసుపత్రి నుంచి త్వరలోనే డిశ్చార్జ్ అయి తిరిగి కోలుకుంటారని సమాచారం.

# విద్యార్థుల ఆందోళనల వేళ నీట్ లీక్‌పై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు



**మొదటిపేజీ తరువాయి -** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారికి అత్యంత కఠినమైన శిక్ష విధించాలని ఆయన పిలుపునిచ్చారు. పేపర్ లీక్‌లను నిరోధించడం జాతీయ బాధ్యత అని ఉద్ఘాటించారు. ఇవాళ జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ 'మంగళ్ మిలన్' సమావేశం అనంతరం కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేని పటిష్ఠమైన (ఫూల్‌ప్రూఫ్) వ్యవస్థను నిర్మించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ప్రధాని కోరినట్లు రిజిజు తెలిపారు.చట్టసభల్లో ప్రభుత్వానికి మద్దతుగా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు ఐక్యంగా ఉండాలని ప్రధాని కోరారు. అదే సమయంలో ప్రతిపక్షాలు కూడా పార్లమెంటులో నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని, దేశ భవిష్యత్తు, యువత సంక్షేమం కోసం ఎంపీలందరిపైనా ఉమ్మడి బాధ్యత ఉందని మోదీ అన్నట్లు రిజిజు వివరించారు.నీట్ కుంభకోణంపై విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నిన్న పార్లమెంటు వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన వందలాది మంది విద్యార్థులపై పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించి, లాఠీఛార్జ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నిరుద్యోగ యువతను 'బొద్దింకలతో' పోల్చిన వ్యాఖ్యల నేపథ్యంలో ఏర్పడిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) ఈ నిరసనలకు నాయకత్వం వహిస్తోంది.నీట్ పేపర్ లీక్ విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వం స్పందించిందని, నిందితుల అరెస్టులకు దారితీసిందని ప్రధాని చెప్పినట్లు రిజిజు వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే తిరిగి పరీక్ష నిర్వహించామని మోదీ నొక్కిచెప్పారన్నారు. మరోవైపు ఈ ఉద్యమానికి మద్దతుగా 21 రోజుల పాటు నిరాహార దీక్ష చేసిన సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు బలవంతంగా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులపై పోలీసుల దమనకాండను చూశాక, ఆసుపత్రి నుంచే తన దీక్షను కొనసాగిస్తానని ఆయన ప్రకటించారు.ఇదిలా ఉంటే.. తమను ప్రభుత్వం చర్చలకు పిలిచిందని, కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో తమ నేతలు సమావేశమై డిమాండ్లతో కూడిన లేఖను సమర్పించారని సీజేపీ తెలిపింది. ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో జరిగిందని అంగీకరించిన నడ్డా, చర్చల ప్రతిపాదన నిరసనకారుల నుంచే వచ్చిందని స్పష్టం చేశారు.

# ఆగస్టు 30లోగా తనిఖీలు పూర్తి కావాలి

**మొదటిపేజీ తరువాయి -** పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పూర్తి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే ప్రభుత్వ ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ విధివిధానాల్లో భాగంగా ప్రతి ఆర్‌సీవో కచ్చితంగా వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించి, కనీసం ఆరు గురుకుల విద్యాసంస్థలను నేరుగా సందర్శించాలని మంత్రి ఆదేశించారు. విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించిన ఆయన, స్వయంగా తాను కూడా ప్రతి నెలా కనీసం 15 గురుకులాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని వెల్లడించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ఎక్కడా ఫుడ్ పాయిజనింగ్ వంటి ఘటనలు జరగకుండా ఆహార నాణ్యతపై ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు. చదువుతో పాటు క్రీడలు, కళలు, వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్య మిస్తూ, ఒత్తిడి తగ్గించేందుకు సైకాలజిస్టులతో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు.మరొక వైపు సొంత భవనాలు లేని గురుకులాలకు భూముల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మూసీ గురుకులానికి సొంత భవన నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలకు కేటాయించే నిధుల్లో ఆరు శాతాన్ని అత్యవసర మరమ్మతులకు వినియోగించుకునేలా అనుమతించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి గురుకులంలో రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని, విద్యార్థుల భాగస్వామ్యంతో విస్తృతంగా మొక్కలు నాటించి వాటిని సంరక్షించే బాధ్యతలను కూడా వారికి అప్పగించాలని ఆర్‌సీవోలకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు.



## నీట్ లీకేజీ వ్యవహారం అత్యంత బాధాకరం



**మొదటిపేజీ తరువాయి -** బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. నీట్‌తో పాటు ఏ ప్రజా సమస్యపై అయినా పార్లమెంట్‌లో సమగ్రమైన సమాధానం ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. అయితే పార్లమెంట్ సమావేశాలు కేవలం నిబంధనల ప్రకారమే సాగుతాయని, విపక్షాల ఆలోచనలకు అనుగుణంగా జరగవని తేల్చిచెప్పారు. జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేసి ఫొటోలు దిగాలనే ఉద్దేశంతోనే విపక్షాలు సభను వాయిదా వేయిస్తున్నాయని ఆయన విమర్శించారు.సభా నిబంధనల ప్రకారం నీట్ అంశంపై చర్చించేందుకు స్పీకర్ అంగీకరించినప్పటికీ, జీరో అవర్‌ను రద్దు చేసి ఇప్పుడే చర్చ పెట్టాలంటూ విపక్షాలు పట్టుబట్టడం విడ్డూరంగా ఉందన్నారు. విద్యార్థులకు ఇప్పటికే నీట్ రీ-ఎగ్జామ్ నిర్వహించి ఫలితాలు కూడా వెల్లడించామని గుర్తుచేశారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో చట్టసభను ముట్టడిస్తామంటే ఏ ప్రభుత్వమైనా భద్రత దృష్ట్యా నిరసనకారులను అడ్డుకుంటుందని, దానిని వివాదం చేయడం సరికాదని వ్యాఖ్యానించారు.అలాగే అయోధ్య విరాళాల చోరీ ఉదంతంతో బీజేపీ లేదా ఆర్ఎస్ఎస్‌కు ఎలాంటి సంబంధం లేదని రఘునందన్ రావు స్పష్టం చేశారు. ఈ చోరీ కేసుపై సిట్ లోతుగా విచారణ జరుపుతోందని తెలిపారు. ఆలయంలో పనిచేసే ఒక వ్యక్తి దురాశతో చేసిన తప్పును తీసుకొచ్చి ఒక పార్టీకి ఆపాదించడం దుర్మార్గమని మండిపడ్డారు. వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికలు రాబోతున్నందునే, రాజకీయ లబ్ధి కోసం విపక్షాలు బీజేపీపై లేనిపోని ఆరోపణలు గుప్పిస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు నమ్మిన రైతులు తీవ్రంగా నష్టపోయారు




**మొదటిపేజీ తరువాయి -** నారుమడులు పోసుకున్న రైతులు ఇప్పుడు నీళ్లు లేక తీవ్రంగా నష్టపోయారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి మాటలు నమ్మి నాట్లు వేసుకుంటే, ఇప్పుడు నీళ్లు రాక ఆ నారుమడులన్నీ ముదిరిపోయి పుచ్చిపోయే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు.దేవాదుల నుంచి 38.16 టీఎంసీల నీటిని ఎత్తిపోసి, 22 రిజర్వాయర్లను నింపి ప్రతి ఎకరాకు సాగునీరు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం డైలాగులు కొట్టిందని విమర్శించారు. అసలు ఆ నీళ్ల మంత్రికి దేవాదుల కింద ఎన్ని రిజర్వాయర్లు ఉన్నాయో కూడా తెలియదని హరీశ్ ఎద్దేవా చేశారు. అసలు కాంగ్రెస్ ప్రభుత్వానికి నీళ్ల నిర్వహణపై కనీస అవగాహన లేదని విమర్శించారు. దేవాదుల అనేది బీఆర్ఎస్ నిర్మించిన ప్రాజెక్టు అని, ఆ విషయం కూడా కాంగ్రెస్ నాయకులకు తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.కాళేశ్వరం విషయంలో కుంటిసాకులు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేసిన ప్రభుత్వం... మరి దేవాదుల వద్ద నీళ్లు ఎత్తడానికి ఏం అడ్డంకి వచ్చిందో సమాధానం చెప్పాలని నిలదీశారు. తాను ప్రెస్ మీట్ పెట్టి నిలదీసిన తరవాతే మంత్రులు హెలికాప్టర్ వేసుకుని అక్కడికి పరిగెత్తారని తెలిపారు. రేపే మోటార్లు నడుపుతామని మంత్రులు ఒకరిని మించి ఒకరు ఉపన్యాసాలు దంచారని, కానీ ఎనిమిది రోజులు గడిచినా ఇప్పటికీ 10 మోటార్లు కూడా స్టార్ట్ కాలేదని ఎద్దేవా చేశారు. మంత్రులు వెళ్లిన రోజు ఏడు మోటార్లు నడిస్తే, తెల్లారేసరికి అవి ఐదుకి పడిపోయాయని, కాంగ్రెస్ మంత్రుల మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప చేతల్లో శూన్యమని అన్నారు.

# మోసపూరిత కాల్స్‌ను నమ్మవద్దు

నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూలు (సీమకిరణం న్యూస్): జులై 21:** మున్సిపల్ కమిషనర్, ఎంహెచ్ఓ లేదా నగరపాలక సంస్థ అధికారులమని చెప్పి ట్రేడ్ లైసెన్స్ రుసుము, ఆస్తి పన్ను తదితర బకాయిలు చెల్లించాలని కోరుతూ వచ్చే మోసపూరిత ఫోన్ కాల్స్‌ను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల ట్రేడ్ లైసెన్స్ రుసుము చెల్లించాలని కోరుతూ కొందరు అజ్ఞాత వ్యక్తులు ప్రజలకు ఫోన్ కాల్స్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు కమిషనర్ తెలిపారు. నగరపాలక సంస్థ అధికారులు ఎవరూ వ్యక్తిగత ఫోన్ కాల్స్ చేసి ఆన్‌లైన్, యూపీఐ లేదా ఇతర డిజిటల్ చెల్లింపు విధానాల ద్వారా నగదు బదిలీ చేయాలని కోరరని స్పష్టం చేశారు. ట్రేడ్ లైసెన్స్ రుసుములు, ఆస్తి పన్ను లేదా ఇతర మున్సిపల్ బకాయిల చెల్లింపుల కోసం ప్రజలు నేరుగా నగరపాలక సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గుర్తు తెలియని వ్యక్తుల ఖాతాలకు నగదు బదిలీ చేయవద్దని, అనుమానాస్పద కాల్స్ వచ్చిన వెంటనే నగరపాలక సంస్థకు సమాచారం అందించాలని కమిషనర్ కోరారు.

# సిద్ధమైన టిడ్కో గృహాల్లో చేరండి

లబ్ధిదారులకు కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి

త్వరితగతిన అన్ని వసతులు కల్పిస్తాం

కొత్తగా అందుబాటులోకి 554 గృహాలు



**కర్నూలు (సీమకిరణం న్యూస్): జులై 21:** రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం నిర్మించి సిద్ధం చేసిన టిడ్కో గృహాలను పొందిన లబ్ధిదారులు వెంటనే వాటిలో చేరి నివాసం ప్రారంభించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన జగన్నాథగట్టుపై ఉన్న టిడ్కో గృహాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పేద ప్రజలకు శాశ్వత గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం టిడ్కో గృహాలను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఇప్పటికే సిద్ధంగా ఉన్న గృహాలను ఖాళీగా ఉంచకుండా లబ్ధిదారులు వెంటనే స్వాధీనం చేసుకుని నివాసం ప్రారంభించాలని కోరారు. టిడ్కో గృహ సముదాయాల్లో తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, అంతర్గత రహదారులు, పోలీస్ ఔట్‌పోస్ట్, బస్సు సౌకర్యం తదితర మౌలిక వసతులను దశలవారీగా కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. 430 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ గృహాల్లో సి-159, సి-160, సి-161, సి-163, సి-164, సి-165, సి-166, సి-171, సి-172, సి-173, సి-174, సి-175, సి-242, సి-245, సి-246, సి-247 బ్లాకుల్లో కొత్తగా మరో 554 గృహాలు లబ్ధిదారులకు అందుబాటులోకి వచ్చినట్లు వెల్లడించారు. అర్హులైన లబ్ధిదారులు నగరపాలక సంస్థ కార్యాలయంలో సంప్రదించి కేటాయింపు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, టిడ్కో ఏఈ రక్షిత్, టిడ్కో స్పెషలిస్ట్ డాక్టర్ పెంచలయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.ద

## ఏసిబి సీఐ విజయ భాస్కర్ గారికి శుభాకాంక్షలు తెలిపిన ఫరాన్ మొబైల్స్ అధినేత ఇమ్రాన్,



**కర్నూలు క్రైమ్, జూలై 21 (సీమకిరణం న్యూస్):** అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కర్నూలు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విజయ భాస్కర్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఫరాన్ మొబైల్స్ అధినేత ఇమ్రాన్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్‌కు శాలువా కప్పి, పూలమాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఏసిబి సీఐ విజయ భాస్కర్ గారికి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్టు నజీర్



**కర్నూలు క్రైమ్, జూలై 21 (సీమకిరణం న్యూస్):** అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కర్నూలు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విజయ భాస్కర్ పదవీ బాధ్యతలు స్వీకరి౦చిన సందర్భంగా సీనియర్ జర్నలిస్టు, సీమకిరణం మరియు మహాజ్యోతి తెలుగు దినపత్రిక ఎడిటర్ ఎస్.కె. నజీర్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్‌కు శాలువా కప్పి, పూలమాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన నూతన బాధ్యతల్లో విజయవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు.

## ప్రగతి చారిటీ మానసిక వికలాంగులకు అన్నదానం





**నెల్లూరు సిటీ జులై 21 (సీమ కిరణం న్యూస్):** ఏఎస్ పేట దర్గా వంశస్థులు ఎస్ జి ఎన్ ఫయాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో అయ్యప్ప గుడి దగ్గర ఉన్న ప్రగతి చారిటీస్ లో మానసిక వికలాంగులైన పిల్లలకు అన్నదానం బిరియాని స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏఎస్ పేట దర్గా లో మానసిక రోగులు భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమం జరుగుతూ ఉంటుందని వాటిని దృష్టిలో పెట్టుకొని ఆ స్వామి వారి పేరు మీద ఈరోజు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందని ఫయాజ్ అహ్మద్ తెలిపారు. ఏఎస్ పేట దర్గాలో గుల్బర్గా, కడప తరహాలో దర్గా తరఫున కాలేజీలు, స్కూల్స్ ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఏఎస్ పేట దర్గా అన్ని విధాల అభివృద్ధి చెందాలని రాష్ట్ర ముస్లిం యూత్ అధ్యక్షులు షేక్ ఖలిద్ గారు కోరారు.అలాగే గోల్డ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ షానవాజ్ మాట్లాడుతూ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ సారథ్యంలో ఏఎస్ పేట దర్గా చరిత్రలో నిలిచే విధంగా అభివృద్ధి చెందాలని ప్రస్తుతం చైర్మన్ సారథ్యంలో అమలవుతున్న తాలీమే హునర్ ఎందరో మైనారిటీ పేద విద్యార్థులకు వరం లాంటిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్టికల్ అసోసియేషన్ నాయకుడు సమీర్, ఆబిద్ తదితరులు పాల్గొన్నారు..

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ ను 24 వ తారీకు లోగా పూర్తి చేయాలి

పోలింగ్ స్టేషన్లలో మార్పులు చేర్పులు ఉంటాయి

పాణ్యం ఈఆర్వో /జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్





**కర్నూలు , (సీమకిరణం న్యూస్):జూలై 21 :** పాణ్యం శాసనసభ కు చెందిన ఎస్ఐఆర్ ప్రక్రియ ను 24వ తారీఖు లోపల పూర్తి చేయాలని మరియు పోలింగ్ స్టేషన్ ల రేషనలైజేషన్ ఉంటుందని పాణ్యం శాసనసభ రాజకీయ పార్టీల ప్రతినిధులకు పాణ్యం ఈఆర్వో /జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పాణ్యం ఈఆర్వో మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ గారు పాణ్యం శాసనసభ ఎస్.ఐ.ఆర్. కార్యక్రమ ప్రక్రియ మరియు ఎన్నికల కార్యకలాపాల పై రాజకీయ పార్టీ ల ప్రతినిధులు మరియు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్ఓ/జె సి మాట్లాడుతూ... ఎస్ ఐ ఆర్ ప్రక్రియ లో భాగంగా దాదాపు 3లక్షల 35 వేలు ఎన్యుమరేషన్ ఫారం లు ఓటర్లకు అందజేయడం జరిగిందని వాటిలో కొన్ని వెనుకకు రాలేదని , 2002 ఎన్నికల ఓటర్ లిస్టులతో సరిపోల్చుకున్న తర్వాత ఆబ్సెంట్,షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్ లను గుర్తించడం జరిగిందని వాటిని బిఎల్ఓ ల పరిధిలో వారికి లిస్ట్ ఇవ్వడం జరిగిందని వాటిని రాజకీయ పార్టీలు వెరిఫై చేసుకోవలసిందిగా కోరారు. ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే 24 తారీఖు లోగా నివృత్తి చేసుకొని ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. సందర్భంగా కల్లూరు ఏ ఈ ఆర్ ఓ /తాహసిల్దార్ ఆంజనేయులు సమావేశంలో వివరిస్తూ... కల్లూరు మండలంలో 10 పోలింగ్ స్టేషనులు మరియు ఓర్వకల్లు మండలంలో 4 పోలింగ్ స్టేషనుల ను ఓటర్లను దృష్టిలో ఉంచుకొని మార్పులు చేర్పులు జరిగాయని తెలిపారు. ఈ సందర్భంగా కొన్నిచోట్ల ఇంకా 7 కంటే ఎక్కువ పోలింగ్ స్టేషన్ లు ఉన్నవని వాటిని మార్చవలసిందిగా , ఓటర్లకు దూరంగా పోలింగ్ స్టేషన్ లు కూడా ఉన్నవి అవి కూడా ఓటర్ లకు దగ్గర గా మార్చాలి అని రాజకీయ పార్టీలు పాణ్యం ఈఆర్వో ను కోరారు. ఈ సమావేశం లో ఏ.ఈ.ఆర్.ఓ /తాహసీల్దారులు కల్లూరు - ఆంజనేయులు , గడివేముల - వెంకటరమణ మరియు పాణ్యం - ప్రవీణ్ కుమార్, ఓర్వకల్ డిప్యూటీ తహసీల్దార్ షర్మిల , కల్లూరు ఏ ఎస్ ఓ ప్రతాప్ సాగర్, తెలుగు దేశం పార్టీ తరపున నాగేశ్వర రెడ్డి,జనసేన పార్టీ తరపున మంజునాథ్,వై.ఎస్.ఆర్. పార్టీ తరపున సురేష్, తరుపున సి పి ఎం రామకృష్ణ,సూరి మొదలగు వారు పాల్గొన్నారు.

# రహదారి భద్రత నియమాల పై విద్యార్థులకు అవగాహన సదస్సు







**కర్నూలు (సీమకిరణం న్యూస్): జులై 21:** కర్నూలు నగర ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్ గారి ఆధ్వర్యంలో స్థానిక కట్టమంచి రామ లింగారెడ్డి మెమోరియల్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, ఎపి యస్పి సెకండ్ బెటాలియన్ నందు రహదారి భద్రతా నియమాలపై ఏర్పాటు చేసిన సదస్సు కు ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి హాజరయ్యారు. జడ్జి మాట్లాడతూ సమాజంలో ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలను పాటించాలని విద్యార్థులకు, స్కూల్ టీచర్లకు కోరారు. హెల్మెట్, సిటీ బెల్టు ధరించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగిన ప్రాణాలను రక్షించుకోవచ్చు అని తెలిపారు. ఓవర్ లోడు వేసుకుని వాహనం నడపరాదని తెలిపారు. ప్రతి సంవత్సరం రహదారి ప్రమాదంలో అనేకమంది ప్రాణాలను కోల్పోతున్నారని రహదారి నియమాలను పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలని తెలిపారు. అనంతరం కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో మైనర్లు వాహనాలు నడపరాదని తెలిపారు.అట్టి మైనర్లు కారు గాని బైకు గాని నడుపుతూ పట్టుపడితే ఆ వాహన యజమానులకు లేదా అతని తల్లిదండ్రులకు =o. 25, 000/- వేల రూపాయల జరిమానాలతో పాటు మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుందని తెలిపారు. తాగి వాహనం నడిపితే =o.10000/- రూపాయల జరిమానాలతో పాటు గరిష్టంగా ఆరు నెలల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ మరియు రహదారి నమూనా మోడల్ ద్వారా విద్యార్థులకు రహదారి వ్యవస్థ, ట్రాఫిక్ సిగ్నల్, జంక్షన్లు, జీబ్రా క్రాసింగ్ గురించి సవివరంగా వివరించారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు రహదారి భద్రతా నియమాలపై నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన స్టూడెంట్స్ కు కర్నూలు లయన్స్ క్లబ్ ఆఫ్ మెల్విన్ జోన్స్ సంస్థ ప్రతినిధి డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ సహకారంతో జడ్జి గారి చేతుల మీదుగా స్టూడెంట్ లకు సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం రహదారి భద్రత నియమాలపై విడుదల చేసిన పోస్టర్లను జడ్జి గారి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ మరియు ట్రాఫిక్ ఎస్ఐ, లీగల్ ఎయిడ్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, కట్టమంచి రామలింగారెడ్డి మెమోరియల్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ హెడ్మాస్టర్ వెంకటరెడ్డి, టీచర్లు భాస్కర్ హరికృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.





# ASD, DSE పెండింగ్ వెరిఫికేషన్ ప్రక్రియను ఈరోజు లోపు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, (సీమకిరణం న్యూస్):జూలై 21:** జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా పెండింగ్‌లో ఉన్న ASD (Absent, Shifted, Dead) మరియు ఋజు వెరిఫికేషన్ ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత ఈ ఆర్ ఓ లను ఆదేశించారు. మంగళవారం ఎస్ఐఆర్ (SIR) ప్రక్రియలో భాగంగా చేపడుతున్న ఈఎఫ్ (EF) డిజిటైజేషన్, అన్‌కలెక్టబుల్ డేటా ఎంట్రీలు, ఏఎస్‌డీడీ (ASDD) నమోదు తదితర పనుల పురోగతిపై కలెక్టర్ సంబంధిత ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. నియోజకవర్గాల,మండలాల వారీగా పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంత్రాల యం, పాణ్యం నియోజకవర్గాల్లో ASD, DSE వెరిఫికేషన్లు ఎక్కువ పెండింగ్‌లో ఉన్నాయని వాటిని ఈరోజు లోపు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఎనామలీస్ ను ప్రత్యేక కార్యాచరణతో వాటిని పూర్తిగా తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఎనామలీని కేసు వారీగా బీఎల్ఓల ద్వారా పరిశీలించి పరిష్కరించాలని, నిర్దేశిత గడువులోగా పెండింగ్ అంశాలను పూర్తి చేయాలని కలెక్టర్ ఈఆర్వోలను ఆదేశించారు. ERO\T, AEROలు తమ పరిధిలోని దీూాల పనితీరును ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆలూరు, పాణ్యం, ఆదోని నియోజ వర్గాల్లో పెండింగ్ లో ఉన్న ఎనామలీస్ ను తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బుక్ ఏ కాల్ కు సంబంధించిన పెండింగ్ లో ఉండే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, పత్తికొండ ఆర్డీఓ ఓబులేసు, ఆదోని ఈఆర్ఓ అరుణ దేవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు..

# ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన






- ప్రత్యామ్నాయ పంటల సాగుపై శాస్త్రవేత్తల సూచనలు

**వెల్దుర్తి, జూలై 21 (సీమకిరణం న్యూస్):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలోని వెల్దుర్తి, రామళ్లకోట గ్రామాల్లో భారత వ్యవసాయ పరిశోధన యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావం, కరువు నివారణ చర్యలు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతుల నుంచి ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల అవసరం, ప్రభుత్వ సహాయంపై అభిప్రాయాలను సేకరించారు. ప్రధాన శాస్త్రవేత్త డా. వెంకట్ కుమార్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కొనసాగితే రైతులు పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని, సాగులో ఉన్న పంటలను శాస్త్రీయ పద్ధతుల్లో సంరక్షించాలని సూచించారు. అలాగే చెక్‌డ్యాంలు, వ్యవసాయ చెరువులు, మల్చింగ్ వంటి నీటి--భూసంరక్షణ చర్యలను విస్తృతంగా అమలు చేయాలని తెలిపారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల రైతులకు భారత వ్యవసాయ పరిశోధన యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలోని అనుకూల పథకాల ద్వారా సహాయం అందించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా వ్యవసాయ శాఖ ఉప సంచాలకుడు కె. బాలాజీ నాయక్ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమాలు, రైతు మేళాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేస్తున్నామని తెలిపారు. రైతులు ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొని శాస్త్రీయ సలహాలను పొందాలని కోరారు. పత్తికొండ సహాయ వ్యవసాయ సంచాలకుడు మోహన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటలుగా కొర్రలు, సజ్జలు, జొన్నలు, ఉలవలు, మినుములు, పెసర, ఆముదం సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. జాతీయ ఆహార భద్రతా మిషన్, జాతీయ ఆహార నూనెల మిషన్ పథకాల కింద అర్హులైన రైతులకు విత్తనాలు అందజేస్తామని చెప్పారు. రామళ్లకోట ప్రాంతంలో ఉల్లి సాగుకు అనుకూల పరిస్థితులు ఉన్నందున భారత ఉద్యాన పరిశోధన సంస్థ, బెంగళూరు నుంచి నాణ్యమైన ఉల్లి విత్తనాలను తెప్పించి ప్రదర్శనల రూపంలో రైతులకు అందించేందుకు చర్యలు చేపడతామని శాస్త్రవేత్తలు తెలిపారు. అలాగే పొడి భూముల ఉద్యానవన సాగులో భాగంగా ఉసిరి, సీతాఫలం, అంజీర్ వంటి పండ్ల తోటలను ఏర్పాటు చేస్తే రైతులకు దీర్ఘకాలిక ఆదాయం లభిస్తుందని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ఆముదం ఐసీహెచ్--5 రకం, స్వల్పకాలిక కంది రకాలను ఆగస్టు 15 వరకు సాగు చేయవచ్చని తెలిపారు. జూలై చివరి వరకు జొన్న, సజ్జ, కొర్ర పంటలను విత్తేందుకు అనుకూల సమయం ఉందని, సిరిధాన్యాలకు అనువైన అధిక దిగుబడి కొర్ర రకాలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా భారత వ్యవసాయ పరిశోధన యాజమాన్య సంస్థ శాస్త్రవేత్తలు రైతుల అభిప్రాయాలను నమోదు చేసి, భవిష్యత్తులో రైతుల అవసరాలకు అనుగుణంగా పరిశోధనలు, అభివృద్ధి కార్యక్రమాలు రూపొందించేందుకు వాటిని వినియోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత వ్యవసాయ పరిశోధన యాజమాన్య సంస్థ ప్రధాన శాస్త్రవేత్తలు డా. వెంకట్ కుమార్, డా. వెంకటేషన్, డా. సుప్రియ, డా. లక్ష్మణ్, జిల్లా వ్యవసాయ శాఖ ఉప సంచాలకుడు కె. బాలాజీ నాయక్, జిల్లా ఉద్యానాధికారి రాజకృష్ణారెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకుడు మోహన్ విజయ్ కుమార్, ఎరువాక కేంద్రం కర్నూలు ప్రధాన శాస్త్రవేత్త డా. పి. సుజాతమ్మ, కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డా. కె. రాఘవేంద్ర చౌదరి, మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాషా, వ్యవసాయ విస్తరణ అధికారి సంధ్య, రైతు సేవా కేంద్రం సిబ్బంది ప్రమీల, ఆనందలక్ష్మి, శ్రీకాంత్, తనూజతో పాటు రైతులు పాల్గొన్నారు.



# పల్లీలు తింటే మతిమరుపు కూడా తగ్గుతుందా?



పండుగలు, వేడుకలప్పుడు బాదం, జీడిపప్పు,వాల్‌నట్స్ లాంటి గింజలను బహుమతులుగాఇవ్వడం రివాజు. కానీ, పోషకాలతో నిండిన పల్లీలను మాత్రం మనం అంతగా పట్టించుకోం.అయితే, ఖరీదైన గింజల్లో ఉండే పోషకాలన్నీపల్లీల్లో ఉంటాయన్నది నిజం. పల్లీలు మనం అనుకుంటున్నట్టు గింజల వర్గానికి చెందవు. ఇవి కంది, శనగ లాంటి కాయధాన్యాలైన లెగ్యూమ్స్ కుటుంబానికి చెందినవి.

**ఇన్ఫోగ్రాఫిక్‌ప్రొటీన్ల నిధులు**

నాణ్యమైన ప్రోటీన్లకు చవకగా అందుబాటులో ఉండే వనరులు ఏవైనా ఉన్నాయా? అంటే సమాధానం పల్లీలే. 30 గ్రాముల పల్లీల నుంచి 160 క్యాలరీల శక్తి, 7 గ్రాముల ప్రొటీన్ లభిస్తాయి. ఇతర గింజలతో పోలిస్తే మరింత ఎక్కువగా అర్జినైన్ అనే అమైనో యాసిడ్ పల్లీల ద్వారా సమకూరుతుంది. ఇది ఇమ్యూనిటీకి, గుండె ఆరోగ్యానికి హామీ ఇస్తుంది. శరీరంలో నైట్రిక్ ఆమ్లం తయారీకి అర్జినైన్ కీలకం. రక్తనాళాలను వెడల్పు చేయడం ద్వారా రక్త ప్రసరణ సాఫీగా జరిగేలా చేస్తుంది. దీంతో గుండెపోటు ముప్పు తగ్గుతుంది.

**గుండెకు అండగా**

పల్లీల్లో కొవ్వు ఎక్కువగా ఉంటుందనేది నిజమే. అయితే అది గుండెకు మంచి చేసేదే. పల్లీల్లో ఉండే కొవ్వు.. మోనోసాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్‌కు సంబంధించింది. ఇది కొలెస్ట్రాల్ తగ్గించడంలో సాయపడుతుంది. దీనికి అదనంగా పల్లీలు గుండెకు అండగా నిలిచే యాంటి ఆక్సిడెంట్స్, విటమిన్ ఇ, ఫోలిక్ యాసిడ్‌ను కలిగి ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ తగ్గించడంలో దోహదపడతాయి. పల్లీల్లో ఉండే ప్లాంట్ ఫైబర్ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో దోహదపడుతుంది.

**అల్జీమర్స్‌నూ తగ్గించగలవు**

పల్లీల్లో రెస్‌వెరట్రాల్ అనే పాలిఫినాల్ ఉంటుంది. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. క్యాన్సర్ ముప్పును తగ్గిస్తుంది. వయసు మీదపడటాన్ని వాయిదా వేస్తుంది. వీటిలో నియాసిన్ ఉంటుంది. ఇది రెస-వెరట్రాల్‌తో జతకలవడంతో పల్లీల్లో అల్జీమర్స్‌ను నివారించే శక్తి కూడా ఉంటుంది.

**చర్మానికీ మేలు**

పల్లీల్లో ఓలిక్ ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంలోనూ సాయపడుతుంది. చర్మానికి మంచి చేస్తుంది.మంచి చిరుతిండి పోహా, ఉప్మా, పెరుగన్నం, పులిహోర%ా% ఇలా వివిధ ఆహార పదార్థాల్లో పల్లీలు కలుపుకొంటే మంచిది. ఉప్పు వేయకుండా వేయించిన పల్లీలను మధ్యాహ్న సమయంలో స్నాక్స్‌గా తీసుకోవచ్చు. పల్లీల కారం అన్నంలో కలుపుకొని తిన్నా తగినన్ని పోషకాలు అందుతాయి.

# ఏఐని నమ్ముకుంటే మన తెలివి తెల్లారిపోయినట్టే



చదువుల్లో, ఉద్యోగాల్లో, వ్యాపారాల్లో అంతటా పోటీ వాతావరణమే. ఈ పోటీ ఇప్పటివరకు మనుషుల మధ్యే! కానీ, భవిష్యత్తులో మన పోటీదారు ఎవరో తెలుసా? ఇప్పుడు మనం వాడేందుకు ఎంతగానో ఇష్టపడే ఏఐ. అవును.. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మన తెలివిని తెల్లారిపోయేలా చేస్తున్నది. మనల్ని బద్ధకస్తుల్ని చేసేస్తున్నది. ఎంతలా అంటే.. మన గురించి మనం చెప్పుకోవడం మానేసి.. ఏఐని చెప్పమనే స్థితికి వచ్చేశాం. అందుకే.. తాజాగా కొన్ని కంపెనీలు ఓ ట్విస్ట్ ఇస్తూ ప్రకటనలు జారీ చేశాయి. ఏఐతో క్రియేట్ చేసిన రెజ్యూమెలను నమ్మేంత పిచ్చోళ్లం కాదంటున్నాయి.అలా జెనరేట్ చేస్తే రిజెక్ట్ చేస్తామని కుండబద్దలు కొడుతున్నాయి. ఎందుకిలా అంటే.. “టెల్ అజ్ అబౌట్ యువర్ సెల్ఫ్?’ అని అడిగితే.. మీరు చెబుతారా? ఏఐ వచ్చి చెబుతుందా?’ అని అభ్యర్థుల్ని ప్రశ్నిస్తున్నాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్, టెక్నాలజీ, టెలికమ్యూనికేషన్స్, లాజిస్టిక్స్.. లాంటి రంగాల్లో ఈ రకమైన ఏఐ రెజ్యూమెల వడపోత పక్కాగా అమలు చేస్తున్నాయి కంపెనీలు.తమ స్కిల్స్‌ని అభ్యర్థులు స్వయంగా రాసినట్టుగా అనిపిస్తే మాత్రమే ఆ రెజ్యూమెలను పరిగణనలోకి తీసుకుంటున్నాయి. ఏఐ టూల్స్‌తో డెవలప్ చేసినవి బుట్టదాఖలు చేస్తున్నాయి. కొన్ని సర్వేల ప్రకారం ఏఐ టూల్స్ వాడి రెజ్యూమెలు రాస్తున్నవారి శాతం పెరుగుతున్నదట. అమెరికాలో 28 శాతం మంది ఏఐని విరివిగా వాడుతున్నారట. జెనరేషన్ ‘జెడ్’ ఏఐ టూల్స్ వాడకంలో ముందు వరుసలో నిలుస్తున్నది.ఈ నేపథ్యంలో వ్యక్తిగత విషయాలను వెల్లడించడానికి కూడా ఏఐపై ఆధారపడుతున్న వాళ్లలో ఏపాటి స్కిల్స్ ఉంటాయో అన్న అనుమానం కొద్దీ.. కంపెనీలు కాస్త కఠినంగానే వ్యవహరిస్తున్నాయి. ఏది ఏమైనా.. కెరీర్‌కి కీలకమైన రెజ్యూమెను క్రియేట్ చేయడంలో ఏఐ సాయం తీసుకున్నప్పటికీ చివరగా.. మీరే క్షుణ్నంగా రీరైట్ చేసుకుని స్పష్టంగా, సెన్సిబుల్‌గా ఉండేలా జాగ్రత్తపడటం అవసరం!

# ప్యాకెట్ పాలను ఎక్కువ సేపు మరిగిస్తే జరిగేది ఇదే



ఇంటర్నెట్ డెస్క్: పాలను చాలా మంది ఇష్టంగా తాగుతారు. ఒకప్పుడు నేరుగా గెదేలు, ఆవులు ఉన్న వారింటికి వెళ్లి పాలు తెచ్చుకునే వారు. ఇప్పుడు పరిస్థితులు మారాయి. గ్రామాల్లోకి సైతం పాల ప్యాకెట్లు వచ్చాయి. ఇక పట్టణాలు, నగరాల విషయానికి వస్తే చెప్పనవసరం లేదు. కొన్ని అసాధారణ పరిస్థితుల్లో అప్పుడే పుట్టిన పిల్లలకు సైతం ప్యాకెట్ పాలు పటిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. మరి అలాంటి ప్యాకెట్ పాలను ఎంత సేపు మరిగించాలో మీకు తెలుసా. ఎక్కువ సేపు మరిగిస్తే జరిగే అనర్థాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**పాలలో అనేక పోషకాలు..**

పాలలో అనేక పోషక విలువలు ఉంటాయని మనకు తెలుసు. ఇందులో ఉండే క్యాల్షియం మన ఎముకలను దృఢంగా చేస్తుంది. అందుకే చిన్నపిల్లలు, వృద్ధులకు ప్రతిరోజూ ఒక గ్లాసు చొప్పున కుటుంబసభ్యులు ఇస్తుంటారు. దీంట్లో ఉండే పోషకాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే ప్యాకెట్ పాలు వాడే వారు వాటిని ఎక్కువ సేపు మరిగించకూడదని డైటీషియన్లు చెప్తున్నారు. అలా మరిగించడం వల్ల వాటిలోని పోషకాలు, విటమిన్లు నశిస్తాయని చెప్తున్నారు.

**ఎక్కువ సేపు మరిగిస్తే ఏం జరుగుతుంది?**

పాలను ప్యాక్ చేయడానికి ముందు పాశ్చరైజ్ చేస్తారు. అంటే 71డిగ్రీల సెల్సియస్ వద్ద వాటిని వేడి చేసి మళ్లీ సున్నా డిగ్రీల వద్ద చల్లబరుస్తారు. ఆ తర్వాత వాటిని ప్రాసెస్ చేసి ప్యాకింగ్ చేస్తారు. దీని వల్ల వివిధ రకాల అనారోగ్యాలు, వ్యాధులకు కారణమయ్యే బ్యాక్టీరియా చనిపోతుంది. ఈ విధానంలో మైక్రో ఆర్గానిజంల సంఖ్య గణనీయంగా తగ్గించి పాలను వాడుకునేందుకు అనువుగా మారుస్తారు. ఇలాంటి పాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అయితే ఇంతకు ముందు మనం చెప్పుకున్నట్లు 71డిగ్రీల సెల్సియస్ వద్ద వేడి చేసి చల్లబరిచిన పాలను మళ్లీ మనం అతిగా వేడి చేస్తే అందులోని పోషక విలువలు దెబ్బతింటాయని నిపుణులు చెప్తున్నారు.

**ఐదు నిమిషాలకు మించి వద్దు..**

అందుకే ప్యాకెట్ పాలను వాడేవారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పాలు పొయ్యి మీద పెట్టి ఇతరత్రా పనులు చేయవద్దు. అక్కడే ఉండి ఐదు నిమిషాలపాటు వేడి చేస్తే సరిపోతుంది. ఐదు నిమిషాలకు మించి వాటిని వేడి చేయవద్దు. అంతేకాకుండా ఏ రోజు ప్యాకెట్ పాలను ఆ రోజే వాడుకోవడం మంచిది.

# గతంలో పేర్లు మార్చుకున్న దేశాలివే



ఇండియా పేరు మారబోతున్నదా? మన దేశాన్ని కేవలం భారత్ అని మాత్రమే పిలవాలా? ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ ఊహాగానాలు దేశవ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారాయి. రాజ్యాంగ సవరణ ద్వారా ఇండియా పేరును భారత్‌గా మార్చేందుకు మోదీ సర్కార్ పావులు కదుపుతోందనే ప్రచారం జోరందుకుంది. ఈ క్రమంలో అసలు ఒక దేశం పేరును అంత సులువుగా మార్చేయొచ్చా? గతంలో ఏ దేశాలైనా తమ పేర్లను మార్చుకున్నాయా? వంటి వివరాలను ఇప్పుడు చూద్దాం..

**తుర్కియే**

ఈమధ్యకాలంలో పేరు మార్చుకున్న దేశం తుర్కియే. 2022లో ఐక్యరాజ్యసమితి ఆమోదంతో టర్కీ అని ఉన్న తమ దేశం పేరును తుర్కియేగా మార్చుకుంది. ఇలా పేరు మార్చుకోవడం వెనుక ఒక కారణం ఉంది. అదేంటంటే.. టర్కీ అంటే ఫెయిల్యూర్, మూరు?డు, సిల్లీఫెలో అని ఇంగ్లిష్‌లో అర్థం వస్తుంది. దీంతో తక్కువ చేసేలా ఉన్న పేరును మార్చుకోవాలని భావించారు. దీంతో తుర్కుల సంస్కృతి, సంప్రదాయాలు, నాగరికత, విలువలకు అద్దంపట్టేలా ఉన్న తుర్కియే పేరును ఖరారు చేసుకున్నారు.

**శ్రీలంక**

మన పొరుగున ఉన్న శ్రీలంక దేశానికి కూడా గతంలో చాలా పేర్లు ఉండేవి. విజయ అనే రాజు పాలించినపన్పుడు ఆ దేశాన్ని తంబపన్నీ అని పిలిచేవారు. దీన్నే రామాయణంలో లంక అని పేర్కొన్నారు. తమిళులు ఈలం అని పిలిచేవారు. ఇలా ఎన్ని పేర్లు ఉన్నప్పటికీ క్రీ.శ.993 తర్వాత కోలా వంశస్థుల పాలనలో ముమ్ముడి కోలమండలంగా ప్రాచుర్యం పొందింది. గ్రీక్ భౌగోళిక శాస్త్రవేత్తలు టాప్రోబానా అని.. పర్షియన్లు, అరబ్‌లు సారాందాబ్ అని పిలిచేవారు. అయితే 1505లో పోర్చుగీస్ చేతుల్లోకి వెళ్లిన తర్వాత మాత్రం వాళ్లు సీలోన్ అని పేరు పెట్టారు. ఆ తర్వాత బ్రిటీషర్స్ కూడా అదే పేరును కంటిన్యూ చేశారు. ఆంగ్లేయుల ఆధిపత్యం నుంచి బయటపడిన తర్వాత 1972లో సీలోన్ అనే పేరును శ్రీలంకగా మార్చుకున్నారు.

**మయన్మార్‌జి**

మన దేశానికి పక్కనే ఉన్న మయన్మార్‌ను గతంలో బర్మా అని పిలిచేవారు. ఇక్కడి బర్మన్ ప్రజలు మాట్లాడే భాషను బర్మీస్/మైన్మ/బామ అని అంటారు. దీంతో ఆ దేశాన్ని బర్మా అని పిలిచేవారు. అయితే ప్రజాస్వామ్య పాలనను అణిచివేసిన అనంతరం ఒక ఏడాది తర్వాత అంటే.. 1989లో మిలటరీ లీడర్లు హఠాత్తుగా బర్మా పేరును మయన్మార్‌గా మార్చేశారు.

**చెకియాజి**

చెకియా కంటే చెక్ రిపబ్లిక్ అంటేనే చాలామందికి తెలుసు. ఈ దేశాన్ని మొదట్లో బోహెమియా అని పిలిచేవారు. ఈ దేశానికి అప్పట్లో స్లావిక్ తెగ నాయకుడు చెక్ వచ్చి స్థిరపడ్డారు. ఈ తెగ వాళ్లు మాట్లాడే భాషను కూడా చెక్ అనే పిలిచేవారు. అయితే 1918లో ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది.

# అనంత వ్రతం.. అద్భుత ఫలప్రదం



అనంతుడిపై అత్యంత సుందరంగా పవళించి.. అనంత విశ్వాలనూ కాపుకాసే దేవుడు అనంత పద్మనాభుడు. స్వామి రూపంలో స్థితి మాత్రమే గోచరించదు. సృష్టికర్తతోపాటు, లయకారుడి తత్వాలూ స్వామి చిత్తరువులో దర్శనమిస్తాయి. అంటే సృష్టి, స్థితి, లయ తత్వాలకు ప్రతిబింబం స్వామి. పన్నగ శయనుడికి కావేరీ తీరం అచ్చొచ్చిందేమో! ఈ నదీమతల్లి తటిపై ఆది (శ్రీరంగపట్నం), మధ్య (శివసముద్రం), అంత్య (శ్రీరంగం) రంగాల్లో కొలువుదీరి భక్తుల హృదయాంతరంగాల్లో నయన మనోహరుడిగా పేరొందాడు.కావేటి రంగడు మన తెలుగు రాష్ట్రాల్లో రంగనాథుడిగా పలు ఆధ్యాత్మిక కేంద్రాల్లో వెలిసి నిత్యపూజలు అందుకుంటున్నాడు. ఆ స్వామి సేవలో తరించే అవకాశం కల్పిస్తుంది ‘అనంత పద్మనాభ వ్రతం’. భాద్రపద శుద్ధ చతుర్దశి సందర్భంగా ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. కష్టాలు తీరిపోవాలని, కోరికలు నెరవేరాలని ఈ వ్రతం నిర్వహిస్తారు. అరణ్యవాసంలో ఉన్న పాండవులు.. శ్రీకృష్ణుని సలహా మేరకు అనంత పద్మనాభ వ్రతం చేశారని పురాణ కథనం. ఆధ్యాత్మిక సాధనకు, ధర్మకామ్య సిద్ధికి అనంత వ్రతం ఉత్తమ సాధనంగా చెబుతారు.పద్మనాభుడి అర్చనలో మహావిష్ణువు పానుపు అయిన అనంతుడిని ఆరాధిస్తారు. వ్రతం విధివిధానాలు భవిష్యోత్తర పురాణంలో వివరించారు. పిండితోగానీ, దర్భలతోగానీ ఏడు పడగల సర్పాన్ని తయారుచేసి అష్టదళ పద్మమంటపంపై గానీ, కలశంపై గానీ అనంతస్వామిని ప్రతిష్ఠించి షోడశోపచార పూజలు నిర్వర్తిస్తారు. కలశంలో పవిత్ర జలాలలో యమునా నదిని ఆవాహన చేసి వ్రతం కొనసాగిస్తారు. పూజలో భాగంగా 14 ముడులు కలిగిన ఎర్రని తోరాలను స్వామి దగ్గర ఉంచుతారు. తోరాలలోని 14 ముడులు ఒక్కో దేవతకు సంకేతంగా చెబుతారు.దిక్పాలకులు, రవి, వరుణుడు, అగ్ని, ఇంద్రుడు, ఉపేంద్రుడు, యముడు, బ్రహ్మ, చంద్రుడు, జీవుడు, శివుడు, వాయువు, అశ్విని దేవతల సాక్షిగా వ్రతాన్ని ఆచరిస్తున్నామని ఈ ముడుల ద్వారా తెలియజేస్తారు. వ్రత పరిసమాప్తి తర్వాత వాటిని దంపతులు తమ చేతులకు ధరిస్తారు. ఈ వ్రతాన్ని పాలీ చతుర్దశి వ్రతం అనీ, కదళీ వ్రతం అనీ పిలుస్తారు. ఒకసారి వ్రత దీక్షను స్వీకరించిన దంపతులు ఏటా తప్పకుండా ఆచరించాల్సి ఉంటుంది. కుదరని పక్షంలో ఎవరైనా వ్రతంలో ఉంచిన తోరాలనైనా తప్పనిసరిగా ధరించాలని పెద్దలు చెబుతారు. పౌర్ణమితో కూడుకున్న చతుర్దశి అయితే అనంత వ్రతానికి మరింత శ్రేష్ఠమని పెద్దల మాట.

# డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం ఎలాన్ మస్క్ షాకింగ్ కామెంట్స్




అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై హత్యాయత్నం ఘటనపై స్పందించిన ప్రముఖ బిలియనీర్ ఎలాన్ మస్క్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్‌లపై హత్యాయత్నం ఎందుకు జరగడం లేదని ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. అయితే ఆదివారం ట్రంప్ గోల్ఫ్ ఆడుతున్న ఫ్లోరిడాలోని గోల్ఫ్ కోర్స్ వెలుపల కాల్పులు జరగడంతో రెండో హత్యాయత్నంగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఫ్లోరిడాలో ట్రంప్‌పై హత్యాయత్నం జరిగినట్లు ఎఫ్‌బీఐ పేర్కొంది. దీంతో రిపబ్లికన్ ప్రెసిడెన్షియల్, పలు ఏజెన్సీలు ఆయన సురక్షితంగా ఉన్నారని తెలిపాయి.డొనాల్డ్ ట్రంప్‌పై జరిగిన ఘోరమైన దాడి తర్వాత ప్రముఖ బిలియనీర్ ఎలాన్ మస్క్ ఆశ్చర్యకరమైన రియాక్షన్ ఇచ్చారు. డొనాల్డ్ ట్రంప్‌పై పదే పదే దాడి జరుగుతుండగా, కమలా హారిస్, జో బిడెన్‌పై దాడి చేయడానికి ఎవరూ ప్రయత్నించడం లేదని మస్క్ అన్నారు. మస్క్ ఈ వ్యాఖ్యపై వివాదం రేగుతోంది. ఈ క్రమంలో ఎలాన్ మస్క్ డొనాల్డ్ ట్రంప్‌కు మద్దతుదారుగా ఉన్నారని అనేక కామెంట్లు వస్తున్నాయి. ట్రంప్ విషయంలో మస్క్ తరచుగా సోషల్ మీడియాలో పోస్ట్‌లు చేస్తున్నారని అంటున్నారు. మస్క్ వ్యాఖ్యలు చేయడం ప్రస్తుతం చర్చనీయాశంగా మారాయి. దీనిపై పలువురు ట్రంప్ మద్దతుదారులు ఆయనకు అనుకూలంగా పోస్ట్‌లు చేస్తుండగా, మరికొంత మంది మాత్రం విమర్శిస్తున్నారు.అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమారుడు ట్రంప్ జూనియర్, ట్రంప్ బయలుదేరే ప్రాంతానికి చాలా దగ్గరగా పొదల్లో అధికారులు 47 రైఫిల్‌ను కూడా కనుగొన్నారని చెప్పారు. ఆ తర్వాత ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్‌లోని ట్రంప్ గోల్ఫ్ కోర్స్‌లో కాల్పులు జరిగాయి. అక్కడి లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రకారం పొదల్లో %ాఖ%-47 కనుగొనబడిందని పేర్కొన్నారు. పెన్సిల్వేనియాలో ఎన్నికల ర్యాలీలో కాల్పులు జరిపిన రెండు నెలల తర్వాత ట్రంప్‌పై ఇటీవల మళ్లీ హత్యాయత్నం జరిగింది. అప్పుడు ట్రంప్ కుడి చెవికి స్వల్ప గాయమైంది. దాడి చేసిన వ్యక్తిని భద్రతా సిబ్బంది వెంటనే కాల్చిచంపారు.

**రియాక్షన్స్‌జి**

అయితే ఇప్పుడు సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు అనుమానిత దాడి చేసిన వ్యక్తిని ర్యాన్ రూత్‌గా గుర్తించారు. షూటింగ్ తర్వాత ర్యాన్ రూత్ పొదల్లో దాక్కున్నాడు. అయితే సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్పులు జరపడంతో అక్కడి నుంచి పారిపోయాడు. అనంతరం అనుమానిత నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, డెమొక్రాటిక్ ప్రత్యర్థి వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్ కూడా స్పందించారు. ఇద్దరికీ ఈ అంశం గురించి వివరించినట్లు వైట్ హౌస్ తెలిపింది. ఆ క్రమంలో మన దేశంలో ఎలాంటి రాజకీయ హింస లేదా హింసకు ఆస్కారం లేదని పేర్కొన్నారు. ట్రంప్ క్షేమంగా ఉండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# డొనాల్డ్ ట్రంప్‌పై మళ్లీ కాల్పులు ఆయన స్పందన ఇదే



అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ పై ఇటీవల ఫిలిడెల్ఫియాలో హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. ఆ ఘటనను మరచిపోకముందే మరో హత్యాయత్నం ఘటన కలకలం రేపింది. ఫ్లోరిడాలోని వెస్ట్ ఫామ్ బీచ్ ప్రాంతంలో ఉన్న ట్రంప్ ఇంటర్నేషనల్ గోల్ఫ్ క్లబ్ సమీపంలో కాల్పుల ఘటన సంచలనం సృష్టించింది.

**ఘటనపైజి**

ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో (భారత కాలమానం ప్రకారం రాత్రి 11.30 గంటలు) ఈ కాల్పులు జరిగినట్లు అమెరికా సీక్రెట్ సర్వీస్ విభాగం తెలిపింది. అయితే, ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకొనే ఈ కాల్పులు జరిగాయా.. లేదా.. అన్నదానిపై స్పష్టత లేదని పేర్కొంది. మరోవైపు ట్రంప్ ప్రచార బృందం కూడా కాల్పుల ఘటనపై ప్రకటన చేసింది. “ట్రంప్ సురక్షితంగానే ఉన్నారు. ఇంతకుమించి ఇప్పుడేం చెప్పలేం” అని ప్రచారం బృందం అధికారిక ప్రతినిధి స్టీవెన్ వెల్లడించారు.ఈ ఘటనపై స్పందించిన ట్రంప్ తాను క్షేమంగా, ఆరోగ్యంగా ఉన్నట్లు తెలియజేశారు. తన చుట్టూ తుపాకీ శబ్దాలు వినిపించాయన్నారు. కానీ ఎన్నికల ప్రచారం నుంచి తనను ఎవరూ ఆపలేరని అన్నారు. ఎప్పటికీ లొంగిపోనని అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే జులైలో జరిగిన కాల్పుల తర్వాత ట్రంప్‌పై ఇటీవల మళ్లీ జరగడం చర్చనీయాంశంగా మారింది. గోల్ఫ్ క్లబ్‌లో కాల్పులు జరిపిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపారు. అతని పేరు ర్యాన్ వెస్లీ రోత్ అని, ఘటనా స్థలంలో పొదల్లో ఏకే 47 దొరికిందన్నారు. అదే సమయంలో సీక్రెట్ సర్వీస్ కూడా ఈ వ్యవహారంపై దర్యాప్తు ప్రారంభించింది.ఈ కేసుకు సంబంధించిన సన్నిహిత వర్గాల సమాచారం ప్రకారం ట్రంప్ ఇంటర్నేషనల్ గోల్ఫ్ క్లబ్‌లో పేలిన బుల్లెట్లు మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. వెస్ట్ పామ్ బీచ్‌లోని ట్రంప్ ఇంటర్నేషనల్ గోల్ఫ్ కోర్స్‌లో సీక్రెట్ సర్వీస్ అనుమానాస్పద వ్యక్తిని గుర్తించినట్లు ఆయా వర్గాలు తెలిపాయి. దీని తర్వాత ఏజెంట్లు అక్కడి తుపాకీ బారెల్‌ను పోలి ఉండటం చూసి, వారు కాల్పులు జరిపారు.


**హింసకు తావు లేద**

అదే సమయంలో అమెరికా అధ్యక్ష ఎన్నికల అభ్యర్థి కమలా హారిస్ కూడా ఈ ఘటనను ఖండించారు. మాజీ అధ్యక్షుడు ట్రంప్ ఉన్న ఫ్లోరిడాలోని గోల్ఫ్ కోర్స్ దగ్గర కాల్పులు జరిగినట్లు నాకు సమాచారం అందిందని ఆమె అన్నారు.“హింసకు అమెరికాలో చోటు లేదు. ట్రంప్ సురక్షితంగా ఉన్నారని తెలిసి సంతోషంగా ఉంది” అని ఆమె వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని జో బైడెన్, వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్‌లకు తెలియజేశామని వైట్‌హౌస్ తెలిపింది.


**ట్రంప్ టార్గెట్**

అంతకుముందు జులై 14న పెన్సిల్వేనియాలో ట్రంప్ ర్యాలీ సందర్భంగా కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు గాయపడ్డారు. దాడి చేసిన వ్యక్తిని 20 ఏళ్ల థామస్ మాథ్యూ క్రూక్స్‌గా గుర్తించారు. అతను దాడి జరిగిన కొద్దిసేపటికే సీక్రెట్ సర్వీస్ స్నిపర్‌లచే చంపబడ్డాడు. దాడి నుంచి ట్రంప్ తృటిలో తప్పించుకోగా, చెవికి బుల్లెట్ గాయం తగిలింది.

# మూత్రంలో రక్తం వస్తే కిడ్నీల్లో ఫిల్టర్లు దెబ్బతిన్నట్లేనా



కిడ్నీలు.. మన శరీరంలోని విషతుల్యమైన పదార్థాలను వడపోసి మూత్రం ద్వారా బయటికి పంపుతాయి. హార్మోన్లు, ఎంజైమ్స్ విడుదలలో కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి మనిషికీ చిక్కుడు గింజ ఆకారంలో రెండు మూత్రపిండాలు ఉంటాయి. ఒక్కో మూత్రపిండంలో 10 లక్షల నుంచి 12 లక్షల ఫిల్టర్లు ఉంటాయి. రక్తాన్ని వడపోస్తూ అందులోని వ్యర్థాలను తొలగించడమే వీటి పని. ఈ ప్రక్రియలో భాగంగా కొంత ప్రొటీన్ మూత్రం ద్వారా బయటికి వెళ్తుంది. ఈ ప్రొటీన్ ఎక్కువ మోతాదులో బయటికి వెళ్లినప్పుడు కిడ్నీలు ‘గ్లోమెరులార్’ వ్యాధికి గురవుతాయి. తీవ్రంగా దెబ్బతింటాయి కూడా. ఈ వ్యాధికి సంబంధించి లోతైన పరిశోధనలు జరుగుతున్నాయి. ప్రస్తుతం అత్యాధునిక ఔషధాలు, సమర్థమైన చికిత్సా పద్ధతులు అందుబాటులో ఉన్నాయి.రక్తాన్ని వడపోయడంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తాయి కిడ్నీలు. వాటిలోని సూక్ష్మమైన రక్తనాళికలు ఒక గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. ఆ సముదాయాన్నే ‘గ్లోమెరులార్స్’ అంటారు. వాడుక భాషలో ‘ఫిల్టర్స్’ అనీ పిలుస్తారు. ఒక్కో కిడ్నీలో 10లక్షల నుంచి 12లక్షల వరకు గ్లోమెరులార్స్ ఉంటాయి. తక్కువ బరువుతో పుట్టే పిల్లల్లో జన్మతః ఫిల్టర్లు తక్కువ సంఖ్యలో ఉంటాయి. వయసు పెరుగుతున్నప్పుడు కూడా ఫిల్టర్ల సంఖ్య క్రమంగా తగ్గుతుంది.అయినా కిడ్నీల పనితనంలో ఎలాంటి మార్పూ ఉండదు. ఏదైనా కారణం వల్ల ఈ ఫిల్టర్లు దెబ్బతిన్నప్పుడు, మూత్రం ద్వారా ఎక్కువ మోతాదులో ప్రొటీన్ బయటికి వెళ్లిపోతుంది. దీనివల్ల కిడ్నీలు దెబ్బ తింటాయి. సాధారణంగా, ఎవరికైనా 20-50 మిల్లీగ్రాముల ప్రొటీన్ మూత్రంలో పోవడం సహజమే. అంతకు మించి.అంటే, ఒక గ్రాము లేదా అంతకంటే ఎక్కువ వెళ్లిపోతే మాత్రం సదరు రోగికి కిడ్నీ సమస్యలు ఉన్నాయనిచెప్పవచ్చు.మూడు గ్రాములకు మించి ప్రొటీన్ విడుదలైనప్పుడు దాన్ని ‘నెఫ్రోటిక్ సిండ్రోమ్’ అంటారు. ఈ రుగ్మత అప్పుడే పుట్టిన పిల్లల నుంచి వృద్ధుల వరకు ఏ వయసు వారికైనా రావచ్చు. రక్తంలో ప్రొటీన్ అనేది చాలా అవసరం. మోతాదుకు మించి బయటికి పోయినప్పుడు కిడ్నీలు విఫలం అవుతాయి. ‘గ్లోమెరులార్’ వ్యాధి తత్వమే ఇది. ఫలితంగా అనేకానేక రుగ్మతలు చుట్టుముడతాయి. గ్లోమెరులార్ వ్యాధులు ప్రధానంగా పది రకాలు. అందులో ఎక్కువ శాతం కనిపించేవి.ఇది నిపుణులు మొట్టమొదట గుర్తించిన గ్లోమెరులార్ వ్యాధి. దీనిపై ప్రపంచవ్యాప్తంగా అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. కొంతమందిలో ఈ జబ్బు సోకిన వెంటనే, అతి వేగంగా ముదురుతుంది. వ్యాధిని గుర్తించేలోపే జరగరాని నష్టం జరిగిపోతుంది. కిడ్నీ వ్యాధిగ్రస్తుల్లో 70 శాతం మందికి ఐజీఏ నెఫ్రోపతి వల్లనే మూత్రపిండాలు దెబ్బతింటాయి. ఈ మధ్యకాలంలో యువత సైతం ఈ వ్యాధి బారిన పడుతున్నది. సాధారణంగా రుగ్మత లక్షణాలు పైకి పెద్దగా కనిపించవు. దీంతో



వ్యాధి తీవ్రతను చాలామంది ఆలస్యంగా గుర్తిస్తారు.అప్పటికే కిడ్నీలు విఫలం అయిపోయి ఉంటాయి. ముఖ్యంగా ఈ వ్యాధి వల్ల రక్తపోటు పెరుగుతుంది. అందుకని, నలభై ఏండ్లలోపు వారిలో అధిక రక్తపోటు సమస్యలు కనిపిస్తే.. వెంటనే మూత్రపిండ పరీక్షలు చేయించుకోవాలి. ప్రొటీన్, ఎర్ర రక్తకణాలు మూత్రంలో ఎక్కువగా పోతున్నట్టు గుర్తిస్తే గ్లోమెరులార్ రుగ్మతతో బాధపడుతున్నట్టు అనుమానించాల్సి ఉంటుంది. సాధారణంగా రక్తంలో క్రియాటిన్ 1.2 ఎంజీ ఉండాలి. అలా కాకుండా 1.3 లేదా అంతకంటే ఎక్కువ ఉంటే కిడ్నీ సమస్య ఉన్నట్టు.

**2.** మెంరబ్రేనస్ నెఫ్రోపతి

ఐజీఏ నెఫ్రోపతి తరువాత ఎక్కువగా కనిపించే కిడ్నీ వ్యాధి. ఇది కూడా స్త్రీ, పురుషులు ఇద్దరిలో రావచ్చు. దీనివల్ల రక్తపోటు పెరుగుతుంది.

**3.** ల్యూపస్ నెఫ్రోపతి

మహిళల్లో ఎక్కువగా వచ్చే వ్యాధి. అందుకని వారిలో రక్తపోటు అకస్మాత్తుగా పెరిగిపోతే .. వెంటనే కిడ్నీ పరీక్షలు చేయించడం ఉత్తమం. మూత్రంలో ప్రొటీన్ ఎక్కువ మోతాదులో పోతున్నట్లు నిర్ధారణ జరిగినా కూడా.. కిడ్నీ సమస్యగా గుర్తించి

తదుపరి పరీక్షలు చేయించాలి. వ్యాధి దశను కచ్చితంగా గుర్తించి, చికిత్స అందించాలి.

**4.** ఎంసీడీ నెఫ్రోపతి

మినిమల్ చేంజ్ డిసీజ్.. ఎంసీడీ నెఫ్రోపతి అనేది చిన్నపిల్లల్లో వచ్చే కిడ్నీ వ్యాధి. తొలిదశలోనే కనిపెట్టి, కచ్చితమైన వైద్యం చేయించాలి.

**5.** అమైలైడోసెస్ నెఫ్రోపతి

ఈ వ్యాధి వృద్ధుల్లో ఎక్కువగా వస్తుంది. నలభై దాటిన తరువాత కనీసం సంవత్సరానికి ఒక సారైనా కిడ్నీ పనితీరు పరీక్షలు చేయించుకోవాలి.

**6.** ఎక్లాంప్సియా నెఫ్రోపతి

ఇది గర్భిణులలో వస్తుంది. వారిలో అకస్మాత్తుగా రక్తపోటు పెరిగిపోతుంది. అందుకే, అసాధారణంగా పెరిగే బీపీని నిర్లక్ష్యం చేయకూడదు.

**అందుబాటులోని చికిత్సలు..**

వ్యాధి ప్రారంభ దశ అయితే.. మందులతో చికిత్స చేయవచ్చు. మొదటి దశలో ఉన్నప్పుడు మాత్రమే ఇవి మంచి ఫలితాలను ఇస్తాయి. వ్యాధి రెండో దశకు చేరితే డయాలసిస్ చేయాల్సి ఉంటుంది. వ్యాధి చివరి దశ లేదా మూడో దశకు చేరితే.. కిడ్నీ మార్పిడి ఒక్కటే మార్గం. పరిస్థితి అంతవరకు రాకుండా జాగ్రత్త పడాలి.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com